మత్స్యకారుల సంక్షేమానికి చర్యలు

నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్‌ను కలిసి చర్చిస్తున్న మెట్టు సాయికుమార్

అబిడ్స్, నవంబర్ 28 : తెలంగాణలో మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అదే విధంగా మత్స్య శాఖ ఎగుమతులను పెంచేలా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. మత్స్య కార్మికుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నామన్నారు. తెలంగాణ మత్స్యకారుల అభివృద్ధి కోసం పూర్తి సహాయ సహకారాలు అందించాలని బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ వెంకటేశ్‌ను కోరారు.

పుట్‌పాత్ వ్యాపారులకు న్యాయం చేయాలి

నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు కౌసర్ మొహినుద్దీన్, మాజీద్‌హుస్సేన్

మెహిదీపట్నం, నవంబర్ 28 : నగరంలోని రోడ్లపై పోలీసులు చేపట్టిన ఆపరేషన్ రోప్ వల్ల ఎంతోమంది జీవనోపాధి కోల్పోతారని, అలాంటి వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలని కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కౌసర్‌మొహినుద్దీన్, మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. గురువారం నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌ను కలిసి పుట్‌పాత్ వ్యాపారాల తొలగింపుపై చర్చించారు. పుట్‌పాత్ వ్యాపారాలను తొలగిస్తున్న అధికారులు ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు.

ఆదర్శప్రాయుడు.. మహాత్మా జ్యోతిరావు పూలే

• వర్ధంతి కార్యక్రమంలో.. మాజీ మంత్రి కేటీఆర్

సుల్తాన్‌బజార్ : అణగారిన వర్గాలకు విద్య నందించడంలో జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనిదని నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ఏ వెంకటరాజశేఖర్ అన్నారు. గురువారం నిజాం కళాశాలలో పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. బహుజనుల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ఉపేందర్‌రెడ్డి, బీసీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, పీఆర్‌వో డాక్టర్ కవిత షిండే, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

గోల్నాకలో..

మహాత్మాజ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. గురువా రం అంబర్‌పేట అలీ కేఫ్ చౌరస్తా వద్ద నిర్వహించిన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గోల్నాక : తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి నివాళులర్పిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

సుల్తాన్‌బజార్ : పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నిజాం కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్

జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన బీఆర్ఎస్ నాంపల్లి నియోజకవర్గ నాయకులు సి.సంజయ్, అశోక్ ముదిరాజ్ తదితరులు –మెహిదీపట్నం

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

• కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పార్టీ కార్వాన్ నియోజకవర్గ నాయకులు

మెహిదీపట్నం, నవంబర్ 28 : బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గురువారం బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ నాయకులు జీవన్‌సింగ్, ముత్యాల భాస్కర్ తదితరులు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. జీవన్‌సింగ్ కార్వా న్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహమూద్‌అలీ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతాం : జీవన్‌సింగ్

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతామని, కార్వాన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తెస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్ అన్నారు.

తాను పార్టీకి రాజీనామా చేసినా పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ దానిని తిరస్కరించారని, గురువారం తనను పిలిచి పార్టీ కోసం పనిచేయాలని ఆదేశించినట్లు జీవన్‌సింగ్ తెలిపారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు తాను పార్టీ పటిష్టతకు నిరంతరం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన

రవీంద్రభారతి,నవంబర్ 28: విద్యార్థులు ప్రదర్శించిన మాయబజార్, రేసుగుర్రం నృత్య ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. గురువారం స్లేట్ స్కూల్ 18వ వార్షికోత్సవాన్ని రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్కూల్ డైరెక్టర్ వాసిరెడ్డి అమర్నాథ్ జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థుల నృత్య ప్రదర్శనను ప్రారంభించారు. ప్రిన్సిపాల్స్ స్వప్న, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

'కుదురు' గ్రంథావిష్కరణ

కుదురు గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ బాలాచారి, బీఎస్ రాములు

రవీంద్రభారతి, నవంబర్ 28 : కవి, రచయిత్రి నాంపల్లి సుజాత రచించిన కుదురు వ్యాస సంపుటిని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ, బహుళ త్రైమాసిక పత్రిక ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలోని మినీహాల్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమానికి డాక్టర్ తిరునగరి దేవకీదేవి అధ్యక్షత వహించగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి, పూర్వ బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు విచ్చేసి కుదురు వ్యాస సంపుటిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కవి యాకుబ్, నాళేశ్వరం శంకరం, కొండవీటి సత్యవతి, విమలక్కమానస ఎండ్లూరి, గీతాంజలి, ఉషారాణి, మారోజు దేవేంద్ర, సాహితీవేత్తలు, రచయితలు పాల్గొన్నారు.

బాదంగీర్‌సాయి గొప్ప రంగస్థల నటుడు..

బాదంగీర్‌సాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ కేవీ రమణాచారి

రవీంద్రభారతి, నవంబర్ 28 : అధునాతన కళలకు చోదక శక్తిని అందించేది రంగస్థలమని బాదంగీర్‌సాయి నమ్మారని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. గురువారం రవీంద్రభారతిలోని మినీహాల్‌లో సంగమం నిర్వహణలో బాదంగీర్‌సాయి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమణాచారి బాదంగీర్‌సాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంగమం వ్యవస్థాపక అధ్యక్షుడు సంజయ్‌కుమార్, గోవాడ క్రియేషన్స్ వెంకట్, బాదంగీర్‌సాయి కుమార్తె తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 3న చిత్రకళా ప్రదర్శన

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిత్యానందరావు వ్యవస్థాపకులు రమేశ్ బైరు

రవీంద్రభారతి, నవంబర్ 28 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, పికాసో దిస్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్తంగా చిత్రకళ ప్రదర్శనను డిసెంబర్ 3న ఉదయం 11 గంటలకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తెలుగు యూనివర్సిటీ పూర్వ విద్యార్థి ఉమేశ్వరి దీప బహదూర్, మారిషస్ తెలిపారు. తెలుగు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు చిత్రకళా ప్రదర్శన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు మహేశ్, రమేశ్ బైరు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి

మాట్లాడుతున్న లక్ష్మణ్‌రావు, బజరంగ్ సేన ప్రతినిధులు

కాచిగూడ, నవంబర్ 28: ఫీల్‌ఖానాలోని మహాదేవ్ ఆలయంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అధికారులు తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్‌రావు డిమాండ్ చేశారు. గురువారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలయంలో కొన్ని రోజులుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడంలేదని తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులు బిల్డర్‌తో కుమ్మక్కై ఆలయంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కె.రాఘవకుమార్, ప్రియచారి, శ్రీనివాస్‌గుప్తా, రామేశ్వర్‌మిశ్రా, భరత్‌రాం, తుల్జారాం, సంజయ్‌దహిమ, గోవింద్ ఇండోరియా తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం

మెహిదీపట్నంలోని రాజరాజేశ్వరి కమ్యూనిటీ హాల్‌లో అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు అన్నదానం కార్యక్రమం కొనసాగుతుంది. నవంబర్ 3న ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం జనవరి 1 వరకు ఉంటుందని నిర్వాహకులు గురుస్వామి అప్పారావు, శ్రీకాంత్ తెలిపారు.

– మెహిదీపట్నం, నవంబర్ 28

మాలల సింహగర్జనను విజయవంతం చేయండి

ప్రచారం చేస్తున్న మాల మహానాడు నాయకులు

అంబర్‌పేట, నవంబర్ 28 : డిసెంబర్ ఒకటిన జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ మాల మహానాడు నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్ బస్తీలో బస్తీ అధ్యక్షుడు కె.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గడప గడపకూ వెళ్లి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, అంబర్‌పేట నియోజకవర్గ సింహగర్జన ఇన్‌చార్జి క్రాంతికుమార్, సన్నీ, బస్తీ పెద్దలు రాజ గోపాల్, బలరాం, అర్జున్, రవి, సత్యనారాయణ, ప్రదీప్, బాలకృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన ఎన్ఆర్ఐ ప్రతినిధులు

జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని ఎన్ఆర్ఐ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమె కార్యాలయంలో ఆస్ట్రేలియా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు కపిల్ రెడ్డి, సంతోష్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి నగర పురోగతిపై చర్చించారు. – అబిడ్స్, నవంబర్ 28

వృద్ధుడు మృతి

కాచిగూడ, నవంబర్ 28: చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్సై మోతీలాల్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు 23న బర్కత్‌పుర చిల్లా సమీపంలో ప్రమాదవశాత్తు కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు అక్కడకు చేరుకొని వృద్ధున్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు కాచిగూడ పోలీసులు తెలిపారు. వివరాలకు 9059008010లో సంప్రదించాలని ఏఎస్సై కోరారు.

రక్తదానం మహాదానం

ఆర్కేపురం, నవంబర్ 28 : రక్తదానం మహాదానమని షైన్ వేవ్ చారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు డా.ముస్తఫా అన్నారు. మంగళవారం అరోరా పీజీ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో విద్యార్థులు రక్తదానం చేసేందుకు ముందుకొచ్చారు. అనంతరం డా.ముస్తాఫా మాట్లాడుతూ రక్తం కొరత ఉండడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం సరైన సమయానికి దొరకకపోవడంతో ప్రాణాలు పోయిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తం ఇవ్వడానికి ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో విజయ తదితరులు ఉన్నారు.

కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేటిక్స్‌పై అంతర్జాతీయ సదస్సు

కాన్ఫరెన్స్ సావనీర్‌ను ఆవిష్కరించిన వీజేఐటీ కళాశాల కరెస్పాండెంట్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జేఎన్‌టీయూహెచ్ ఈసీఈ ఎమిరిటస్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్ ప్రతాప్‌రెడ్డి

అబిడ్స్, నవంబర్ 28 : వీజేఐటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ద్వారా ఇన్నోవేషన్ ఇన్ కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేటిక్స్‌పై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. జేఎన్‌టీయూహెచ్ ఈసీఈ ఎమిరిటస్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్ ప్రతాప్‌రెడ్డి, కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ డాక్టర్ పల్లా రాజేశ్వరరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. మొబైల్ కమ్యూనికేషన్ మోడ్‌ల తరాలు, తాజా పురోగతులను వివరించారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. కమ్యూనికేషన్ ఇన్ఫర్మేటిక్స్‌లో సాధించిన పురోగతిని వివరించారు. ప్రిన్సిపాల్ సాయిబాబ రెడ్డి, ఐసీఐసీఐ–2024 కాన్ఫరెన్స్ చైర్మన్ డాక్టర్ ఎం రాజేంద్ర ప్రసాద్‌లు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఇన్నోవేషన్స్ ఇన్ కమ్యూనికేషన్ ఇన్ఫర్మేటిక్స్ ప్రతినిధులకు హైబ్రిడ్ మోడ్‌లో పేపర్లను సమర్పించేందుకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు.

వీజేఐటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ. సాయిబాబారెడ్డి, అక్రిడిటేషన్స్ డీన్ డాక్టర్ ఎ.పద్మజ, అకడమిక్ కోఆర్డినేటర్ ఎం. శ్రీలత, సీనియర్ ఏఓ ఆర్. వెంకటాచలం, ఐసీఐసీఐ–2024 కాన్ఫరెన్స్ చైర్మన్ డాక్టర్ ఎం. రాజేంద్రప్రసాద్, కన్వీనర్ డాక్టర్ ఎస్. తులసి ప్రసాద్‌లతో పాటు అంతర్జాతీయ విశ్వ విద్యాలయాల నుంచి ప్రముఖులు కాన్ఫరెన్స్‌లో ప్రసంగించారు. ఈసీఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

శాంతిభద్రతలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

మాట్లాడుతున్న కాచిగూడ ఏసీపీ రఘు, సీఐ చంద్రకుమార్

కాచిగూడ, నవంబర్ 28: శాంతి భద్రతలు కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కాచిగూడ ఏసీపీ వి.రఘు అన్నారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ, బస్తీ కమిటీ ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ.. ప్రజలు, వ్యాపారస్తులు, బస్తీ కమిటీల సహకారంతో కాచిగూడ డివిజన్ పరిధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయాలు, కాలనీ, అపార్ట్‌మెంట్, బస్తీలు, పలు వ్యాపార సముదాయాలు, థియేటర్లు, పెట్రోలు బంక్‌లు, విద్యాసంస్థలు, లాడ్జిలు, హోటళ్లు తదితర ప్రాంతాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గుర్తు తెలియని వ్యక్తులు కనబడినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలకు సమస్యలు తలెత్తితే 8712660506, 8712660540 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అడ్మిన్ ఎస్సై డి.సుభాష్, శరత్‌శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న పద్మశాలీల కార్తిక వన భోజనాలు

• పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

అంబర్‌పేట, నవంబర్ 28 : అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం సంఘం 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీలోని ఫ్యాకల్టీ క్లబ్‌లో కార్తికమాస వన భోజనాలు, పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శిక్‌కుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనందభాస్కర్, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్‌కుమార్, తెలంగాణ బీసీ కమిషన్ తొలి చైర్మన్ బీఎస్ రాములు తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గం పద్మశాలి సంఘం కులబాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు 9391396698 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రైల్వే ట్రాక్‌పై పోలీసుల పెట్రోలింగ్

కాచిగూడ, నవంబర్ 28: రైల్వే ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నట్లు కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప అన్నారు. గురువారం రైల్వే పీఎస్‌లో మాట్లాడుతూ.. దొంగతనాలు, ఆకతాయిల అల్లర్లు జరుగకుండా కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్‌లపై కానిస్టేబుల్స్, ఏఆర్ కానిస్టేబుల్స్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని అన్నారు. దీంతో రైల్వే ట్రాక్‌లపై అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూస్తున్నామని తెలిపారు. కాచిగూడ పరిధిలో రైల్వే ట్రాక్‌లపై గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే 8712658584 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

బీఫార్మసీ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 28: ఓయూ పరిధిలోని బీఫార్మసీ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ మొదటి, రెండు, మూడు, నాలుగు, అయిదు, ఆరో సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవచ్చని అన్నారు.

హకీంపేట్ కుంటలో వీడీసీసీ రోడ్ల నిర్మాణం

మెహిదీపట్నం, నవంబర్ 28 : కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్ కుంటలో జీహెచ్ ఎంసీ సర్కిల్–13 ఇంజినీరింగ్ అధికా రులు అంతర్గతరోడ్ల నిర్మాణ పనులను చేపట్టారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొ రేటర్ ఎండీ నసీరుద్దీన్ ఈ పనులను గురువారం పరిశీలించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. గురువారం టోలిచౌకీలోని పార్టీ కార్యాలయం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు.

– మెహిదీపట్నం, నవంబర్ 28

ఎంఫిల్ ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 28: ఓయూ పరిధిలోని ఎంఫిల్ ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ కోర్సు పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సంవత్సరం(పార్ట్–2) రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 11వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. వివరాలకు ఓ యూ వెబ్‌సైట్ www.osmania. ac.in లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that Mrs. Y. Shashi Rekha W/o. Y. Laxma Reddy is proposing to mortgage the below mentioned property to avail a loan facility from my client M/s. Yes Bank Ltd. having its office at Begumpet, Hyderabad. That the said mortgager states that, the original link document pertaining to the property bearing Registered sale deed Nos. 224/1993 dated 18.01.1993 & 694/2001 dated 19.03.2001 were misplaced by her and the originals of the same are not available for custody of the bank. It is further represented that, the schedule property is not subjected to any encumbrances, mortgages, third party claims (or) private sales, etc. This notice is caused calling for any claims, objections whatsoever based on the said lost documents. In the event of any such claim/objection etc., they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage, treating that no claims, objections or disputes on the said property. The claims thereafter if any, shall not be entertained.

Schedule of Property

All that the Flat no 4, bearing Municipal No. 12-2-709/C/19/4, (PTI No.1071215600) in First Floor, of "Sai Ram Apartments", admeasuring 800 Sq.feet, together with undivided share of land admeasuring 50.00 Sq.yards or 42.0 Sq.mtrs situated at Gudimalkapur, Hyderabad and bounded by:- North: Passage & Open To Sky South: Open to Sky East: Flat no.3 & Staircase West Open to Sky.

Sd/- K. RAJA GOPAL REDDY, B. RAMACHANDRA REDDY
Advocates
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park Hyderaguda, Hyderabad -29.
Cell: 9866313940, 9000763973